Regd. No. H. 18.

విడి ప్రతి 0-30 పై.

శుక్రవారం 25-12-70


# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 51

ముక్కోటికి
శ్రీరంగం యాత్ర
చిదంబరం - తంజావూరులతో 3 క్షేత్ర
ములే. 5-1-71 తేదినుండి 4 రోజులు
రూ. 88 లు. ముక్కోటి 7-1-71 తేది.
అన్నపూర్ణ అండ్ జగద్గురు
శంకర యాత్రాసంస్థ,
పద్మా కాఫీవర్క్సు - బోజాహాలు నెదురు.
నెల్లూరు.

25-12-70 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్లో
Once upon a time
in the West
ముగ్గురు యోధులు
కలర్ యార్నక్ పిక్చర్.
గుడ్ బేడ్ అగ్లీ ఫార్
ఎ ఫ్యూ డాలర్స్ మోర్
చిత్రములను మించిన చిత్రం.



సోమశిల ప్రాజెక్టుకోసం 600 మంది రైతులతో స్పెషల్ రైలు 22 తేది నెల్లూరునుండి బయలుదేరి పోయింది. చిత్రం ఎడమవైపు – తోరణాలు, నినాదాలు అలంకరించుకున్న స్పెషల్ రైలు, వీడ్కోలుకు వచ్చిన వందలాది ప్రజలు; కుడివైపు – ఈ బృహత్ కృషికి మూలకారకుడైన జి. ప. ఛేర్మెన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, ఎం. ఎల్. సి. గునుపాటి రామచంద్రారెడ్డి.

# ఇందిరాసాగర్! ఎక్కడదీపేరు?

## 600 మంది రైతులతో సోమశిల స్పెషల్ బయలుదేరిపోయింది!

దాదాపు 600 మంది రైతులతో, శాసనసభ్యులు, సమితి అధ్యక్షులు తదితర ముఖ్యులతో సోమశిల స్పెషలు రైలు 22 తేది సాయంత్రం నెల్లూరునుండి బయలుదేరి పోయింది. నెల్లూరుజిల్లాకు సంబంధించి ఇది చరిత్రాత్మక సంఘటన. అపూర్వోదంతం. జిల్లా వ్యాప్తమైన ఇంతటి కర్షక ప్రాతినిధ్యమున్న రాయబారవర్గం మున్నెన్నడు ఎక్కడికీ పోలేదు. కడకు నెల్లూరులో అనేకసార్లు జరిగిన సోమశిల సభలకుకూడా ఇంతమంది రైతులు రాలేదు. సోమశిల రాయబారంతోపాటు దేశాటన కార్యక్రమాన్ని జతపర్చడంవల్ల ఇంతటి ఆకర్షణ కలిగింది; జి. ప. ఛేర్మెన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి వుపాయము, ఆలోచన, కృషి ప్రశంసనీయాలు.

సోమశిలస్పెషల్ దృశ్యం చూడతగివుణ్ణింది. మధ్యాహ్నం రెండుగంటలకు బయలుదేరుతుందనగా, అంతకుముందే రైలు కిటకిటలాడింది; వీడ్కోలు చెప్పడానికి వచ్చినవారితోను, ఈ వింతను చూడడానికి వచ్చినవారితోను ప్లాట్‌ఫారము, ఆ ప్రాంగణమంతా జనార్ణవమైపోయింది. ఉత్సాహజనకంగా హృదయంగమంగా వుణ్ణింది వాతావరణం. స్పెషల్‌రైలు రెండుమూడు గంటలు ఆలస్యంగా బయలుదేరింది; హైదరాబాదుకు ఏడెనిమిది గంటలు ఆలస్యంగా చేరినట్లుంది.

ప్రధానమంత్రికి ఇవ్వడానికి ఇంగ్లీషులో, ముఖ్యమంత్రికివ్వడానికి తెలుగులోను– రెండు నివేదికలు తయారు చేయించాడు గోపాలకృష్ణారెడ్డి–సచిత్రంగా. సోమశిల ప్రాజెక్టుకు "ఇందిరాసాగర్" అని నామకరణం చేశారు. తెలుగు నివేదికమీదమాత్రం సోమశిల ప్రాజెక్టనే అన్నారు. నివేదికలో సోమశిలనుగూర్చిన చారిత్రక, సాంకేతిక వివరాలు పొందుపరచారు. ఢిల్లీ నివేదిక మాంచి ఆర్టుపేపరుమీద, హైదరాబాదు నివేదిక మామూలుకాగితంమీద అచ్చయినాయి.

గోపాలకృష్ణారెడ్డిగారి ఈ ప్రయత్నానికి అందరినుండి మంచి సహకారం లభించింది. ఒకవిధంగాచూస్తే సోమశిల స్పెషల్‌లోకూడా వర్గరాజకీయాలు ప్రతిబింబించాయా అనిపిస్తుంది. సూళ్లూరుపేట, కోట, కావలి, వింజమూరు సమితి అధ్యక్షులు, ఆ ఛాయలకే వచ్చినట్లులేదు. ఇందుకూరుపేట, వెంకటాచలం, రాపూరు, పొదలకూరు అధ్యక్షులు రైల్లో ఎక్కలేదు కాని, పోకపోవడానికి కారణం వీలులేకపోవడమే. వీరు స్టేషనుకువచ్చి వీడ్కోలుమాత్రం ఇచ్చారు. అందులో పొదలకూరు ప్రెసిడెంటు అలవాటులేకుండా ఎర్రని నాజూకు ఖద్దరు వేసుకొనివచ్చాడు. చంద్రశేఖరరెడ్డి వర్గం, సిండికేటు వర్గం దూరంగా వుండినట్లుంది. ఆఖరుక్షణంలో వందలాదిగా త్రోసుకొనివచ్చిన రైతులను సర్దుబాటు చేయడంలో; స్పెషల్ రైలు బైలుదేరడానికి నెరవేర్చవలసిన ప్రాథమిక చర్యలను పూర్తిచేయడంలో; తదితర

—తరువాయి 7 వ పేజీలో

## సోమశిల స్పెషల్ విశేషాలు

★ 22 తేది సాయంత్రం 4–35 గంటలకు 'సోమశిల కిసాన్ స్పెషల్ రైలు'– సోమశిల ప్రాజెక్టుసాధన 'యాత్ర'కైబయలుదేరి వెళ్ళింది. ఈ స్పెషల్ రైలులో సరిగ్గా ఎంతమంది బయలుదేరివెళ్లింది లెక్కతీసి చెప్పాలంటే కష్టమే.

★ మొత్తం 765 మంది 'క్యారీయింగ్ కెపాసిటీ' వున్న 11 బోగీలు (ఒకడైనింగ్ కారు క్యారేజీ, రెండు చిన్న లగేజి క్యారేజీలతోకూడా కలుపుకుని) వున్న స్పెషల్ రైలు ఇది.

★ ఇకపోతే, రైల్వేవారికి చెల్లించబడిన రుసుం వగైరాల వివరం పరికించండి– 765 మంది కెపాసిటీకి రానుపోను టిక్కెట్టొక్కింటికి 90రూపాయలచొప్పున మొత్తం 68 వేలా 8 వందలా 50 రూపాయలు; అదనంగావేసిన రెండు లగేజి క్యారేజీల ఛార్జిక్రింద 14 వేలా 67 రూపాయలు; (డైనింగ్‌కారు క్యారేజీకి ప్రత్యేకంగా ఛార్జి ఏమీలేదట); డెమరేజి వద్దుక్రింద మరో 5 వందల రూపాయలు– మొత్తం 83 వేలా 4 వందలా 17 రూపాయలు చెల్లించబడిందన్న మాట. ఇదిగాక మరో 2 వేల రూపాయల డిపాజిట్ అదికూడా అంటున్నారు. ఇదీ లెక్క.

—తరువాయి 6 వ పేజీలో

ద్వారక
(చంద్రభవన్ ప్రక్కన)
మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు,
ట్రంకురోడ్డు :: నెల్లూరు.
అన్నియు క్రొత్త క్రొత్త వుత్సాహకరమైన రకములు తెచ్చియున్నాము.
మిల్లు, గవర్నమెంటు, నిర్ణయించిన ధరలే.
తాము విచ్చేసి చూడండి.

మద్రాసులో మరో నెల్లూరు హోటలు
హోటల్ పూర్ణ
2 రాజాబాద్ వీధి (సెంట్రల్ బ్యాంకి ప్రక్కన)
టి. నగర్, మద్రాసు-17.
కమ్మని వంటకాలతోకూడిన మాంసాహార,
శాఖాహార భోజనం లభించును.
మద్రాసు వచ్చినపుడు ఒక్కసారి రుచిచూడండి!
—ఎం. ఎస్. కోటారెడ్డి,
ప్రొప్రయిటరు.

सत्यमेव जयते

# గవర్నమెంట్ ఆఫ్ ఇండియా-ఇన్‌కంటాక్సుడిపార్టుమెంట్

# వేలం ప్రకటన

## M/s మీనాక్షిసుందరం మైకామైన్స్ కంపెని [ప్రైవేటు] లిమిటెడ్-మద్రాసు

## వారి షేరు ఒకటికి రూ. 1000 విలువగల 235 సాధారణ షేర్లు.

నెల్లూరుజిల్లా గూడూరుగ్రామ కాపురస్తులు శ్రీ పి. వి. రాఘవరెడ్డి మరియు శ్రీ పి. కోటారెడ్డిగార్లనుండి రావలసిన ఇన్‌కంటాక్సు బకాయి వసూలునిమిత్తము వారికి పైకంపెనీలోనున్న షేరు ఒకటికి రూ. 1,000 విలువగల 235 సాధారణ (equity) షేర్లు నెల్లూరు పట్టణములో ఇన్‌కంటాక్సు ఆఫీసువద్ద 7-1-71 తేదినాడు ఉదయం 11 గంటలకు నెల్లూరు టాక్సు రికవరి స్క్వాడ్ ఇన్‌స్పెక్టరు, శ్రీ జి. సత్యనారాయణమూర్తిగారిచే బహిరంగముగా వేలము వేయబడును.

పై కంపెనీయొక్క మొత్తము షేరు ధనము ఒక్కొక్కటికి రూ 1000 లు. విలువగల 250 సాధారణ (యీక్విటి) షేర్లు, అనగా రూ 2,50,000 లు. సదరు మొత్తము షేరుధనము షేరు హోల్డర్లచే కంపెనీకి చెల్లించబడినది. సదరు కంపెనీలోని షేరుహోల్డర్ల పేర్లు యీ దిగువనుదహరింపబడినవి.

| | | |
|---|---|---|
| 1. శ్రీ పి. వి. రాఘవరెడ్డి | [డైరెక్టరు] | 120 షేర్లు |
| 2. శ్రీ పి. కోటారెడ్డి | ,, | 115 ,, |
| 3. శ్రీ డి. కోదండరామిరెడ్డి | [మానేజింగ్ డైరెక్టరు] | 15 ,, |

పై కంపెనీకి 14-12-72 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే జారీచేయబడిన మైకామైనింగ్ లీజు ప్రకారం సదరు కంపెనీ, నెల్లూరుజిల్లా, రాపూరు తాలూకా, ఊటుకూరు గ్రామములో య 33-83 ట్లు అనగా 13.692 హెక్టార్ల విస్తీర్ణముగల మైకాగనినుండి మైకా త్రవ్వి తద్వారా వ్యాపారము చేయుచున్నది. మరియు సదరు కంపెనీ గడచిన నాలుగు సంవత్సరములలో సగటున సంవత్సరమునకు కిలోగ్రామునకు రూ. 1-72 లు చొప్పున 81,000 కిలోగ్రాముల ముడి మైకాను త్రవ్వి కిలోగ్రాముకు రూ. *11-41* పైసల చొప్పున *14077* కిలోగ్రాముల మైకా కట్టింగులను 81,000 ముడిమైకానుండి తయారుచేసినట్లు తెలిసినది. మరియు సదరు కంపెనీ గడచిన నాలుగు సంవత్సరములలో మైకాఅమ్మకముద్వారా సంవత్సరమునకు సగటున రూ. 89,500 లాభమును ఆర్జించినట్లు తెలిసినది.

వేలమునందు పాల్గొనదలచినవారు వేలమునకు సంబంధించిన యితర వివరములను యీ దిగువ సంతకం చేసిన ఆఫీసరువారినుండి తెలిసికొనవచ్చును.

విజయవాడ-2.
తే 14-12-1970
ఫోను: 4417.

పి. శ్రీరామమూర్తి,
టాక్సు రికవరి ఆఫీసరు.

